క్లుప్తంగా

నర్సరీ పరిశీలన



పలిమెల: మండలంలోని పంకెన జీపీ నర్సరీని ఎంపీఓ ప్రకాశ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలు సకాలంలో నాటి వాటికి క్రమం తప్పకుండా నీటిని అందించాలని సిబ్బందికి సూచించారు. హరితహారం సమయం వరకూ మొక్కలు పెరిగేలా చర్య తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

వరి పంట పొలాల సందర్శన



మల్హర్: మండలంలోని పెద్దతూండ్ల శివారులోని వరి పంట పొలాలను మండల వ్యవసాయ అట్టి సుధాకర్ గురువారం క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా వరిలో కాండం తొలుచు పురుగు అధికంగా ఉన్నట్లు సుధాకర్ తెలిపారు. దీని నివారణకు లమడ సైహలోత్రిన్ 400 ఎంఎల్ ఎకరానికి లేదా క్లోరొంతనీ ప్రోల్ 60 ఎంఎల్, ఎకరానికి లేదా క్లోరోఫైరిపాస్ 50 శాతం, ఈసీ 500 ఎంఎల్, ఎకరానికి లేదా కార్‌టాప్ హైడ్రోక్లోరైడ్ 4జీ గులికలు ఎకరానికి 8కేజీలు వాడి దీని ఉధృతి తగ్గించ వచ్చని ఆయన పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం



మహాముత్తారం: మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గురువారం ఎంపీపీ రత్నం సుభద్ర, సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, ఏఈ రమేష్‌బాబు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సన్మానం



భూపాలపల్లి రూరల్: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ భవనంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును సన్మానించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సమస్యలు ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, విశ్రాంతి ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి జనగం కరుణాకర్ రావు, వరుణకుమారి తదితరులు ఉన్నారు.

వైద్యశిబిరం

వాజేడు: ఏవీటి మిర్చి బాండ్ కంపెనీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు దినేష్, వసుందర రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందించారు. సుమారుగా 100 మంది రోగులు ఈ వైద్య శిబిరంలో పరీక్షలను చేయించుకున్నారు.

'ఎంపీ టికెట్ మాదిగలకు కేటాయించాలి'

కాటారం: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ టికెట్ అన్ని పార్టీలు ఎస్సీ సామాజిక వర్గమైన మాదిగలకు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో అన్ని పార్టీలు ఎస్సీ మాల, నేతకాని వర్గాలకు ఎంపీగా అవకాశం ఇచ్చాయని పేర్కొన్నారు. ఎస్సీ సామాజిక వర్గమైన మాదిగ కులానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉన్నందున రానున్న ఎన్నికల్లో ఎంపీ టికెట్ మాదిగలకు కేటాయించాలని తెలిపారు.

పరామర్శ

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన జర్నలిస్ట్ కాలేశ్వరం నర్సయ్య తల్లి ఉప్పలమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి గురువారం పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

ఓటు హక్కు అమూల్యమైనది

చిట్యాల: ఓటు హక్కు అమూల్యమైనదని ఎస్సై జంగిలి రమేష్, డిప్యూటీ తహసీల్దార్ శివతేజ్ అన్నారు. గురువారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాల నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామయ్య, ఎంఈఓ రఘుపతి, ఎంపీఓ రామకృష్ణ, ఆర్ఐ రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ర ఘుపతి, సర్పంచ్ ఇరుకుల పాటి పూర్ణ చందర్‌రా వు, ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.



చిట్యాల: ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

మల్హర్: జాతీయ ఓటరు దినోత్సవాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం తాడిచర్లలో తహసీల్దార్ కార్యాలయం, జూనియర్ కళాశాలలో, ఆయా గ్రామ పంచాయతీల్లో పంచాయతీ సిబ్బంది ఓటరు దినోత్సవ సందర్భంగా గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. 18 సంవత్సారాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి రవీందర్, అధ్యాపకులు వెంకట్‌రెడ్డి, కరుణాకర్, స్వరూప రాణి, నరేష్, రమేష్, భరత్‌రెడ్డి, రవి, జైపాల్, ఉమామహేశ్వరి, రవి, షబ్బీర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ అనిత అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీతో పాటు ముగ్గుల పోటీలను నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓటు హక్కుతో నిజాయితీ గల నాయకున్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఎంపీఓ సురేష్, ఆర్ఐ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్, ఉపాధ్యాయులు రహీమా, చైతన్యరెడ్డి, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలో 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ కృష్ణవేణి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ఎలాంటి ప్రలోభాలకు లోగకుండా వినియోగించుకోవాలన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వ్యాసరచన, ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ కృష్ణవేణి, నేతాజీ, జలీల్ పాల్గొన్నారు.

రేగొండ(కొత్తపల్లిగోరి): భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కు ఒక వజ్రాయుధమని తహసీల్దార్ సత్యనారాయణ స్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్కిల్‌లో ఉద్యోగులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేందర్, ఎంపీపీ పున్నం లక్ష్మీ, సర్పంచ్ నిశీధర్ రెడ్డి, ఎంఈఓ ప్రభాకర్, ఎంపీఓ రాంప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొత్తపల్లిగోరిలో..

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ రవి కుమార్ తెలిపారు. మండలంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకోని ముగ్గుల పోటీలు నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ రజిత, ఎంపీటీసీ హమీద్, ఎంపీఓ రాంప్రసాద్, పాల్గొన్నారు.

కాటారం: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో అమూల్యమైందని అర్హులైన ప్రతి ఒక్కరు సక్రమంగా వినియోగించుకోవాలని తహసీల్దార్ నాగరాజు అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తహసీల్దార్ కార్యాలయంతో పాటు ఒడిపిలవంచ ప్రభుత్వ పాఠశాలలో ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ఓ ఆయుధం లాంటిది అని ఓటు ద్వారా ప్రజా స్వామ్యంలో అవినీతిరహిత పాలన నిర్మించ వచ్చన్నారు. నయాబ్ తహసీల్దార్ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఆర్ఐ వెంకన్న, ఒడిపిలవంచ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గండు రాజబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 14వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ లక్ష్మీరాజయ్య ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్, అధ్యాపకులు సమ్మయ్య, సదశివ్, సంధ్య శ్వేత, నాగాలక్ష్మి, శైలజ పాల్గొన్నారు.



టేకుమట్ల: మాట్లాడుతున్న అధికారులు



తాడిచర్ల జూనియర్ కళాశాలలో..



మహదేవపూర్‌లో..



కొత్తపల్లిగోరిలో ..



మల్హర్: ప్రతిజ్ఞ చేయిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్



మొగుళ్లపల్లి: ఓటర్లను సన్మానిస్తున్న అధికారులు



మొగుళ్లపల్లిలో..



రేగొండ: బహుమతులు ప్రదానం..



కాటారంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

ఓటరుగా నమోదు చేసుకోవాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్: 18 సంవత్సరాల నిండిన ప్రతీ ఒక్కరు తమ పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటరు అవగాహనపై గురువారం జిల్లాకేంద్రంలోని (బంగ్లాస్ ఏరియా) పాత కలెక్టర్ కార్యాలయం నుంచి సమీకృత కలెక్టర్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, ఆర్డీఓ రమాదేవితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఓటు హక్కు వినియోగానికి సంబంధించిన ప్రతిజ్ఞను అధికారులతో చేయించారు. అత్యధిక సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులను ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు. ఎన్నికలలో ఉత్తమ సేవలు అందించిన బూత్‌లెవల్ ఆఫీసర్లకు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఓటు హక్కు అవగాహనపై వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు డిక్షనరీలను బహుమతిగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని.. ప్రలోభాలకు లొంగకుండా ఓటువేయాలని తెలిపారు. దేశ భవిష్యత్ ఓటరు చేతిలో ఉందన్నారు. ఎన్నికల సమయంలో సక్రమంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహసీల్దార్లు, బీఎల్ఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలిని సన్మానించిన అధికారులు

ప్రభుత్వ కార్యాలయాలు తనిఖీ చేయాలి



మహాముత్తారం: మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు



పలిమెల: మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాస్



రేగొండ: సమావేశంలో పాల్గొన్న అధికారులు

మహాముత్తారం: మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను మండలస్థాయి అధికారులు తనిఖీ చేసి వాటి వరాలను నమోదు చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్ రావు సూచించారు. మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో తనిఖీ సమయంలో నోట్ చేసుకోవల్సిన వివరాలను మండలస్థాయి అధికారులకు వివరించారు. అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాల్లోని వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. వాటి నిర్మాణాల వివరాలను సంబంధిత ప్రోపార్మర్‌లో పూర్తి చేసి జీపీఎస్ ఫొటోతో అప్‌లోడ్ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, వైద్యాధికారి సందీప్, ఏఓ సతీష్, పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, ఏఈ రమేషబాబు, మండల విద్యాధికారి దేవానాయక్, ఏపీఎం రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మమత, భాగ్యలక్ష్మి, ఐకేపీ సీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

పలిమెల: మండలంలోని ఆయా గ్రామాల్లో స్వచ్ఛ భారత్‌లో భాగంగా నిర్మించిన మరుగుదొడ్ల పెండింగ్ బిల్లుల కోసం తనిఖీ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కమిటీ సభ్యులు మండలంలోని ఆయా గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి పెండింగ్‌లో ఉన్న టాయిలెట్స్ ఫిజికల్ స్టేటస్ తనిఖీ చేసి వెరిఫికేషన్ ఫామ్‌తో కూడిన నివేదిక అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రకాష్‌రెడ్డి, ఏపీఓ సునీత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రేగొండ: మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి శామ్యుల్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ సురేందర్ అధ్యక్షతన గురువారం మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శామ్యుల్ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలలో తనిఖీకి సంబంధించిన సలహాలు, సూచనలు అధికారులకు తెలిపారు. గ్రామాలలోని వ్యక్తిగత మరుగుదొడ్లను పంచాయతీ కార్యదర్శులు వెళ్లి, పరిశీలించి దానికి సంబంధించిన ప్రోఫార్మాను పూర్తి చేసి, జీపీఎస్ ఫొటోతో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు సత్యనారాయణ స్వామి, రవికుమార్, ఏఓ వాసుదేవరెడ్డి, ఎంపీఓ రామ్‌ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, ఎఈఓలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఐకేపీ సీసీలు పాల్గొన్నారు.

కాళేశ్వరాలయంలో కరీంనగర్ ఎమ్మెల్యే పూజలు

కాళేశ్వరం: కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వరుడిని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. గురువారం ఆయన కాళేశ్వరం ఆలయ రాజగోపురం వద్దకు రాగా అర్చకులు మార్యదపూర్వకంగా స్వాగతం పలికారు. స్వామివారి గర్భగుడిలో అభిషేక పూజలు చేసి, శ్రీశుభానందదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆశీర్వచ వేదిక వద్ద ఆలయ అర్చకుడు ఫణీంద్రశర్మ శాలువాతో సన్మానించి తీర్థప్రసాదం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, ఓగేష్ తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే కమలాకర్‌ను సన్మానిస్తున్న అర్చకులు

'అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు'

ఎస్ఎస్‌తాడ్వాయి: మేడారంలో జాతర సందర్భంగా జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే మంత్రి సీతక్కపై బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని సీతక్క యువసేనా జిల్లా అధ్యక్షుడు చర్పా రవీందర్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. అభివృద్ధి పనులపై అవగాహన లేని నాయకులు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కమీషన్లు తీసుకున్నా వాళ్లు ఇప్పుడు కూడా అవినీతి జరుగుతుంది అనుకోవడం అవివేకమన్నారు. జాతర అభివృద్ధి పనులు, ఏర్పాట్లు నాణ్యతతో శరవేగంగా జరుగుతున్నాయన్నారు. కాల్వపల్లి ఊరట్టం రోడ్డును గత ప్రభుత్వంలో నాయకులు పట్టించుకోవడం లేదన్నారు. మంత్రి సీతక్క మొదటిసారి మేడారం పర్యటనకు వచ్చిన సందర్భంగా రోడ్ల నిర్మాణాలకు రూ. 5కోట్లు కేటాయించిందన్నారు. జాతర విజయవంతానికి కృషి చేయాల్సిన నాయకులు రాజకీయా స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వంపై ఆరోపణలు తగదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్ప వెంకట్, భిక్షపతితో పాటు తదితరులు ఉన్నారు.

కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి

భూపాలపల్లి రూరల్: వీధి కుక్కల దాడిలో మేక, గొర్రె పిల్లలు మృతి చెందిన ఘటన భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో గురువారం చోటు చేసుకొంది. గ్రామస్తులు, బాధితుడు రవి తెలిపిన కథనం ప్రకారం.. గొర్లవీడు గ్రామానికి చెందిన బైరి రవి తనకు చెందిన 11మేకలు, గొర్రె పిల్లలను రోజులాగే తన ఇంటి వద్ద మేకల పాదిలో ఉంచి వాటికి కాపలాగా తన తల్లిని ఉంచాడు. మిగతా గొర్ల మందను ఉదయం మేత కోసం తోలుకొని వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చాడు. చేరుకునేలోపు 11 మేక, గొర్రె పిల్లలు కుక్కలదాడికి గురై మృతిచెంది ఉన్నాయి. సుమారు రూ.70వేల వరకు నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపాడు. అధికారులు స్పందించి పరిహారం అందించాలని కోరాడు. గ్రామంలో గతంలోనూ కుక్కల దాడికి చాలా మేకలు, గొర్రెలు గురయ్యాయని తెలిపారు. సర్పంచ్, అధికారులు స్పందించి వీధి కుక్కలను గ్రామంలో లేకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రె పిల్లలు

హైదరాబాద్‌కు తరలిన నాయకులు



హైదరాబాద్‌కు వెళ్తున్న నాయకులు

టేకుమట్ల: హైదరాబాద్‌లో నిర్వహించిన బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ తరగతులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు గురువారం హైదరాబద్‌కు తరలి వెళ్లారు. తరలిన వారిలో దాసారపు సదానందం, సట్ల కొమురయ్య, మాదం కొమురయ్య, నామని రాజేందర్, మోతె రాజమౌళి, శాస్త్రాల కిరణ్, చింతలపెల్లి స్వామిరావు గట్టయ్య, తోడేటి కుమార్, కత్తి సంపత్, కృష్ణారెడ్డి, సంపత్, కూర వెంకటరాజిరెడ్డి, కిరణ్‌రావు, బోండ్ల మహేష్ ఉన్నారు.

అనుమతి పత్రాలు కలిగి ఉండాలి



చిట్యాల: వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ



గోవిందరావుపేటలో..

చిట్యాల: ప్రతి వాహనదారుడి వద్ద వాహనాల అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సీఐ వేణుచందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి వాహనాదారుడు అనుమతి పత్రాలు దగ్గర ఉంచుకోవాలని కోరారు. అలాగే ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వకూడదని తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడపొద్దని నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జంగిలి రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

గోవిందరావుపేట: మడలంలోని పస్రా పరిధిలో ఎస్సై షేక్ మస్తాన్ గురువారం విస్తృత తనిఖీలు చేపట్టారు. 75వ గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహించామని ఎస్సై తెలిపారు. తనిఖీలో భాగంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వాహన దారుల వివరాలు తెలుసుకున్నారు.

అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

మహదేవపూర్: మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బొమ్మపూర్ క్రాస్ వద్ద టాటా మ్యాజిక్‌లో అక్రమంగా తరలిస్తున్న గోవులను గురువారం ఏబీవీపీ, వీహెచ్‌పీ కార్యకర్తలు పట్టుకోని పోలిస్టేషన్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పలమెల మండలం సర్వాయిపేట గ్రామం నుంచి వస్తున్న(8) గోవులను పట్టుకోని పోలిస్టేషన్‌కు సమాచారం అందించారు. వేంటనే పోలీసులు స్పందించి గోవులను ఒకచోట ఉంచి టాటా మ్యాజిక్‌ను పోలిస్టేషన్ తరలించారు. గోవుల యాజమానులను విచారించి అక్రమంగా అయితే గోశాలకు పంపించడం జరుగుతుందని ఎస్సై ప్రసాద్ తెలిపారు.



పట్టుకున్న గోవులు